రాజకీయ నైతికతకు ప్రతీక జైపాల్ రెడ్డి

- వర్ధంతి సభలో సీఎం రేవంత్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ బ్యూరో: రాజకీయాల్లో నైతికతకు ప్రతీక కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జైపాల్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఢిల్లీలోని అధికారిక నివాసంలో సీఎం రేవంత్ జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థి నాయ కుడిగా ప్రస్థానం ప్రారంభించిన జైపాల్ రెడ్డి తన తుది శ్వాస విడిచే వరకు విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారని సీఎం పేర్కొన్నారు. తన విషయ పరిజ్ఞానం, వాగ్ధాటితో అటు ప్రజలు, ఇటు పార్లమెంట్‌లో తనదైన ముద్ర వేసిన ఘనత జైపాల్ రెడ్డిదని సీఎం తెలిపారు. ఆయన ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ నేతలు రోహిణ్ రెడ్డి, తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.

న్యూజెర్సీలో రోడ్డు ప్రమాదం

- ఆగిన కారును ఢీకొన్న మరో కారు
- తెలంగాణ టెక్కీ దీపారెడ్డి దుర్మరణం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శ్రీపతి దీపారెడ్డి(44) దుర్మరణం చెందారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన దీపారెడ్డి భర్త రామకృష్ణారెడ్డితో కలిసి న్యూజెర్సీలో నివాసముంటున్నారు. వీరిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో, వారు ప్రయాణిస్తున్న కారు సిగ్నల్ వద్ద నిలిచినప్పుడు, వేగంగా వచ్చిన మరో వాహనం వారి కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీపతి దీపారెడ్డి ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. ఈ సంఘటనతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం అలముకుంది. ఈ ప్రమాదం సమాచారం తెలుసుకున్న ఆకుతోటపల్లి గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న స్థానిక న్యూజెర్సీ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రమాదం అమెరికాలో తీవ్ర కలకలం రేపింది. దీపారెడ్డి భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ప్రయత్నాలు చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
మున్సిపల్ కౌన్సిల్ వారి కార్యాలయం నర్సంపేట్ :: జిల్లా వరంగల్
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

టెండరు నోటీసు. నెం.ఇ1/సిటిఎన్ 02 (2వ పిలుపు)/ఎన్ఎస్‌పిటి/2026-27 తేది: 28.07.2026 పనుల సంక్షిప్త వివరణ: 2 నెం.ల సివిల్ పనులు : రూ.24.975 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది & సమయం: 29-07-2026న ఉ॥11.00 గం॥లు, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం: 04-08-2026న సా॥4.00 గం॥లు. బిడ్లు సమర్పణ ముగింపు తేది: 04-08-2026న సా॥4.30 గం॥లు. బిడ్లు తెరుచుట: 05-08-2026న ఉ॥11.00 గం॥లు. సంప్రదించవలసిన వివరాలు: కమిషనర్, నర్సంపేట్ మునిసిపాలిటీ సెల్ నెం.7680096877, పిన్-506132. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @ www.eprocurement.gov.in వద్ద చూడగలరు. పనుల యొక్క డౌన్‌లోడింగ్ ప్రారంభం: 29-07-2026న ఉ॥ 11.00 గం॥ల నుండి.

సం/- కమిషనర్, నర్సంపేట్ మునిసిపాలిటీ
DIPR.Ro.No.6880-PP/CL/Advt/2026-27, Dt: 28.07.2026

- కార్పొరేట్ సంస్థల్లో లైంగిక వేధింపులు
- మహిళా ఉద్యోగినుల భద్రత ప్రశ్నార్థకం
- 12 శాతం సంస్థల్లోనే అంతర్గత ఫిర్యాదుల కమిటీలు..
- పోష్ చట్టం అమలులో నిర్లక్ష్యం

గతి తప్పిన పోష్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : వెలుగులతో మెరిసిపోయే భవనాలు.. వేల కోట్ల రూపాయల టర్నోవర్‌తో దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన హైదరాబాద్ ఐటీ కారిడార్లో మహిళా ఉద్యోగినుల భద్రతపై ఆందోళనకర పరిస్థితులు వెలుగులోకి వస్తున్నాయి. ఆధునిక కార్యాలయాల వెనుక ఉద్యోగినులు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు, మానసిక ఒత్తిడులు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. రాష్ట్ర కార్మిక శాఖ నిర్వహించిన పరిశీలనలో 12 శాతం సంస్థల్లో మాత్రమే అంతర్గత ఫిర్యాదుల కమిటీలు (ఐసీసీ) ఉన్నట్లు తేలడం పరిస్థితి తీవ్రతను ప్రతిబింబిస్తోంది. నగరంలోని ఓ ప్రైవేటు సంస్థలో పని చేస్తున్న యువతి తన సహోద్యోగి నుంచి ఎదురైన అసభ్య వ్యాఖ్యలు, వెకిలి చేష్టలతో తీవ్ర మానసిక కుంగుబాటుకు గురైంది. కార్యాలయంలో జరిగిన ఈ వేధింపులను తట్టుకోలేక స్నేహితురాలి వద్ద తన బాధను వ్యక్తం చేసింది. ఆమె చొరవతో షీ టీమ్‌ను ఆశ్రయించడంతో సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకున్నారు. ప్రతి బాధితురాలికి ఇలాంటి సహాయం అందడం లేదని మహిళా సంఘాలు చెబుతున్నాయి.

పోష్ చట్టం అమలులో నిర్లక్ష్యం

మహిళలకు సురక్షితమైన కార్యాలయ వాతావరణం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2013లో పోష్ (ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్‌మెంట్) చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం పది మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న ప్రతి సంస్థలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఐసీసీ ఏర్పాటు చేయాలి. బాధితుల ఫిర్యాదులను స్వీకరించి, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడం ఈ కమిటీ బాధ్యత. అయితే తెలంగాణలోని 88 శాతం సంస్థలు ఈ నిబంధనలను పాటించడం లేదని కార్మిక శాఖ పరిశీలనలో వెల్లడైంది.

హైకోర్టు కీలక సూచనలు

కార్యాలయాల్లో మహిళలపై జరిగే వేధింపులకు సంబంధించిన కేసులపై ఇటీవల హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యోగులకు సంబంధించిన ఇలాంటి వివాదాలు ముందుగా సంబంధిత సంస్థలోని అంతర్గత వ్యవస్థ ద్వారానే పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. పోష్ చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన అంతరత కమిటీలను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని ధర్మాసనం సూచించింది. ప్రతి సంస్థలో కమిటీల ఏర్పాటు తప్పనిసరి అని మరోసారి గుర్తు చేసింది. మహిళలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం షీ-బాక్స్ అనే ఆన్లైన్ వేదికను అందుబాటులోకి తీసుకొచ్చినా, ఆశించిన స్థాయిలో వినియోగం లోకి రావడం లేదని అధికారులు పేర్కొంటున్నారు.

షీ టీమ్స్ సేవలు కొనసాగుతున్నా!

బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేసిన షీ టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 86 షీ టీమ్స్‌లో 375 మంది సిబ్బంది పని చేస్తున్నారు. 2025 జూన్ నుంచి 2026 జూన్ వరకు 993 కేసులు నమోదు కాగా, 6,855 ఫిర్యాదులు అందాయి. ఈ కాలంలో 983 మంది ఆకతాయిలపై ప్రత్యక్ష చర్యలు తీసుకున్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే, రోడ్లపై నిఘా పెరిగినా, కార్యాలయాల్లో జరిగే వేధింపులను అరికట్టడంలో వ్యవస్థ పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించలేకపోతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఫిర్యాదుల వెలువ

ఐటి రంగంలోని మహిళా ఉద్యోగుల సమస్యలను వినేందుకు ఈ ఏడాది మేలో ప్రారంభించిన ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయీస్ అనే ఆన్లైన్ వేదికకు ప్రారంభమైన రెండు వారాల్లోనే వందల సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. ఇప్పటికీ ఫిర్యాదులు కొనసాగుతుండటం కార్యాలయాల్లో మహిళల భద్రతపై ఉన్న ఆందోళనను స్పష్టం చేస్తోంది.

జెన్‌జీ అస్త్రంతో కదన రంగంలోకి!

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులపై ఫోకస్ పెంచింది. మిగతాపార్టీల కంటే వేగంగా యువత, విద్యార్థులు కాషాయ ఛత్రం కిందకు వచ్చేలా తెలంగాణలో వేగంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా తెలంగాణలోని నిరుద్యోగ యువత, విద్యార్థుల సమస్యలపై టీ. బీజేపీ నాయకత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది.

విద్యార్థుల ఫీజు సమస్యలపై రాష్ట్ర వ్యాప్త ఉద్యమం...

యువతలో పెరిగిన నిరుద్యోగ సమస్యనూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ అంశాలను బీజేపీ ప్రధాన అస్త్రాలుగా మార్చుకుంటోంది. ఇందులో భాగంగానే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ బీజేపీ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఫీజు బకాయి-బీజేపీ లడాయి పేరుతో సరికొత్త పోరాటానికి సిద్ధమైంది. ఈ నెల 25 నుంచి ఆగస్టు 25 వరకు నెల రోజుల పాటు నిరసనలు చేపట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1800 విద్యాసంస్థలకు బీజేవైఎం నేతలు నేరుగా వెళ్లి ఫీజు బకాయిలపై విద్యార్థుల సంతకాలతో పత్రాలను సేకరించనున్నారు. ఆగస్టు 17న అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించనున్నారు. ఆగస్టు చివరి వారంలో హైదరాబాద్‌లో ఫీజు బకాయిలపై భారీ బహిరంగసభ నిర్వహించి బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను ఆహ్వానించనున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా నమో జెన్‌జీ కాన్‌క్లేవ్‌లు...

రాబోయే ఎన్నికల్లోనూ, పార్టీ విస్తరణలోనూ కొత్త తరం ఓటర్లే కీలకమని భావిస్తున్న బీజేపీ, తమ ఫోకస్‌ను యువత, విద్యార్థుల వైపు మళ్లించింది. ఈ క్రమంలోనే నమో జెన్-జీ కాన్క్లేవ్‌ల పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలేజీ ప్రాంగణాలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో పట్టు సాధించేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. స్థానిక సంస్థలు, మునిసిపల్ ఎన్నికల్లో యువతకే 90 శాతం వరకు అవకాశాలు ఇస్తామని పార్టీ నాయకత్వం ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గట్టి పోటీ ఇవ్వాలంటే సాంప్రదాయ ఓటుబ్యాంకుతోపాటు సరికొత్త ఆలోచనలతో ఉన్న యువతను పార్టీ వైపు తిప్పుకోవడం ఒక్కటే మార్గమని కమలనాథులు భావిస్తున్నారు. వాస్తవానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా జెన్ జీ స్టూడెంట్స్ కాంక్లేవ్ పేరుతో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ప్రధాని మోదీ కూడా స్టార్టప్‌లు, యువత అంటూ ప్రసంగాలు ఇచ్చారు. యువతకు అండగా ఉంటామని, యువ భారత్ అంటూ ప్రధాని చెబుతూ వస్తున్నారు.

ఇన్‌స్టా, ఎక్స్ వేదికగా జెన్‌జీకి చేరువ...

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, ముద్ర యోజన వంటి పథకాలను వివరిస్తూ ఉద్యోగాలు వెతుక్కునే వారిగా కాకుండా, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి అనే మెసేజ్‌ను జెన్-జీ కి చేరవేస్తోంది. ఇప్పటితరం కుల, ప్రాంతీయ సమీకరణల కంటే నేషనలిజం (జాతీయవాదం), టెక్నాలజీ, డెవలప్‌మెంట్‌కే ప్రాధాన్యమిస్తారని బీజేపీ అంచనా వేస్తోంది. అందుకోసమే ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్ షార్ట్‌లు వంటి డిజిటల్ మాధ్యమాల ద్వారా రీల్స్, ఇన్ఫోగ్రాఫిక్స్‌తో జెన్-జీ స్టైల్లోనే కమలనాథులు ప్రచారం మొదలుపెట్టారు.

రాష్ట్ర కేబినెట్‌లో జెన్‌జీకి చోటు: బీజేపీ వ్యూహాత్మక డిమాండ్

ఉద్యోగాల భర్తీలో జాప్యం, పేపర్ లీకేజీల కారణంగానే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిరుద్యోగులు మండిపడ్డారు. ఏకంగా బీఆర్ఎస్‌ను అధికారం నుంచి దించేశారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యోగాల కల్పనలో జాప్యం చేస్తోందని, ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆరోపిస్తున్న బీజేపీ .. తాజాగా నిరుద్యోగ, విద్యార్థి అస్త్రాన్ని కాంగ్రెస్‌పై ప్రయోగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే జెన్‌జీకి రాష్ట్ర కేబినెట్‌లో చోటు కల్పించాలన్న డిమాండ్‌ను బీజేపీ అగ్రనేతలు తెరపైకి తెచ్చారు. జెన్‌జీకి ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇవ్వాలని, మంత్రి పదవులు కట్టబెట్టాలని, ప్రజాప్రతినిధిగా పోటీ చేసే వయస్సును 25 ఏళ్ల నుంచి 21ఏళ్లకు తగ్గించాలన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలనే అస్త్రంగా మలుచుకోవడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యతా అంశంగా మారింది. తెలంగాణ కేబినెట్‌లో జెన్‌జీకి చోటు కల్పించాలన్న బీజేపీ అగ్రనేతల డిమాండ్ రాష్ట్ర రాజకీయాలను ఆసక్తికరంగా మార్చింది. సీఎం రేవంత్‌రెడ్డి వద్ద ఉన్న విద్యా శాఖను యువ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తాజాగా కీలక డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు.

అదేవిధంగా జీహెచ్ఎంసీ మేయర్ పీఠంపై జెన్‌జీ నేతను కూర్చోబెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని బీజేపీ సీనియర్ నేత, ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు హోం, విద్య, మున్సిపల్ శాఖలు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన డిమాండ్‌ను సీఎం ముందుంచుతున్నారు. ఏకంగా హోం శాఖ మంత్రి పదవిని కాంగ్రెస్‌లోని యువ ప్రజాప్రతినిధిగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.యువతలో జాతీయ భావాలు బలంగా ఉండటంతో దేశం మారాలంటే ప్రతీ క్యాంపస్‌లో యువత గళం విప్పాలని బీజేపీ నాయకులు పిలుపునిస్తున్నారు. రాబోయే రోజుల్లో యూనివర్సిటీలు, డిగ్రీ కాలేజీలను టార్గెట్ చేస్తూ క్యాంపస్ కనెక్ట్ పేరిట పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు వేడుకలను నిర్వహించేందుకు కమలం పార్టీ సిద్ధమవుతోంది.

MANAPPURAM FINANCE LTD.

CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House,
P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

వేలం నోటీసు

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 17.08.2026 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. రిజిస్టర్డు లేఖల ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్‌లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేదిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

భద్రాచలం, భద్రాచలం, 0121860700098962, 1024, 1027, 1348, 2684, 2889, 2902, 2934, 2979, 2984, 3149, 3501, 3638, 4149, 4704, 4787, 4916, 4931, 5127, 5479, 5656, 5670, 5684, 5795, 5851, 5858, 6027, 6039, 6058, 7409, 7551, 7578, 7775, 7878, 8065, 8422, 8555, 8572, 8622, 9028, 9134, 9136, 9163, 9230, 9354, 9355, 9470, 9552, 9593, 9622, 9716, 9873, 9986, 0033, 0260, 0406, 0408, 0466, 0476, 0478, 0479, 0490, 0493, 0521, 0560, 0608, 0621, 0622, 0656, 0717, 2908, 2911, 0121860730028804, 5617, 5893, 6344, 7676, 0212, 5413, 5578, 5609, 5896, 5990, 6045, 6589, 7817, 8656, 0099, 1387, 1954, 2084, 2148, 2267, 2470, 2473, 3093, 3100, 3102, 3104, 3106, భూపాలపల్లి, 0133960700053866, 6125, 9818, 0586, 0869, 0881, 1490, 2198, 2551, 3008, 3177, 3205, 4007, 5151, 5407, 5507, 5646, 5686, 5706, 5856, 6286, 6481, 6739, 6744, 6763, 6822, 6837, 6858, 6880, 6898, 6914, 6932, 9853, 0133960730020882, 6394, 7309, 7977, 0343, 0539, 0585, 0609, 0718, 0834, 2893, 2894, 2895, 2896, 2897, 2898, 2899, 2901, 2903, 2904, 2905, 2909, 2910, 2913, 2916, 2925, జగిత్యాల, జగిత్యాల, 0103750700080368, 1459, 1497, 1852, 2579, 2634, 2743, 2875, 3365, 3941, 4370, 4650, 5642, 5707, 5797, 6058, 6149, 6214, 6305, 6476, 6507, 6545, 6695, 6738, 6756, 6772, 6814, 6854, 6929, 6939, 6963, 0103750730027168, 7304, 8350, 9514, 1073, 1560, 2711, 2858, 3022, 3335, 3642, 3758, 3794, 5028, 5114, 5201, 5275, 5371, 1461, 1465, 1466, 1467, 1468, 1475, 1477, 1482, 1488, 1489, 1493, 0321, బస్టాండు రోడ్డు- జనగాం, 0123960700035165, 6101, 6342, 6994, 7079, 7108, 8583, 0123960730014787, 4793, 1271, 1275, 1282, 1283, 1284, 1285, 1289, 1290, 1292, 1295, జనగాం, 0120150700032889, 4190, 5477, 5478, 0120150730006875, 8642, 0124, 5401, 5402, 5403, 5407, 5408, 5409, 5411, కరీంనగర్, కోర్టు ఏరియా, కరీంనగర్, 0117020700091293, 1418, 4975, 5141, 5156, 5295, 5405, 5616, 5905, 5918, 5964, 6115, 6174, 7165, 7203, 7327, 7334, 7371, 7406, 7524, 7530, 7584, 0408, 0117020730032719, 5129, 5130, 7452, 8903, 8910, 9907, 3198, 3726, 3882, 3970, 3986, 1666, 1670, 1672, 1673, 1676, 1677, 1681, 1682, 1684, 1689, 1691, 1692, 1696, 1698, 1701, 1714, 1719, 1721, 1722, 1723, హాస్పిటల్ రోడ్డు, కరీంనగర్, 0124050700050074, 1809, 2011, 2108, 3153, 3311, 3528, 3563, 3599, 3907, 4061, 4309, 4807, 4886, 4928, 5042, 5089, 5316, 7237, 0124050730023590, 9266, 1377, 1378, 1379, 1380, 1382, 1383, 1384, 1385, 1386, 1387, 1388, 1395, 1397, 1398, 1399, 1400, 1401, 1403, 1407, 1409, 1410, 1411, 1413, 1536, 1033, 1112, 1294, హుస్నాబాద్ బస్టాండు, 0102590700088319, 8904, 9163, 0159, 0360, 0518, 0532, 0533, 1687, 1866, 1980, 2016, 2061, 2371, 2550, 2557, 2965, 2975, 2995, 3018, 3029, 3116, 3160, 3225, 3247, 3249, 0102590730016116, 7645, 7646, 8620, 8838, 9406, 9411, 4854, 4855, 4856, 4859, 4861, 4862, 4871, హుజూరాబాద్, 0103200700091749, 4958, 5445, 5814, 6622, 6721, 6733, 7579, 8925, 9067, 9288, 9766, 9858, 0071, 0135, 0267, 0103200730013681, 4688, 4690, 5267, 6478, 7788, 7793, 7867, 9653, 9816, 5268, 5270, 5271, 5273, 5282, జమ్మికుంట, 0102680700072107, 2610, 2654, 3058, 3338, 3456, 3672, 4076, 4128, 4152, 4255, 5903, 6418, 6535, 6695, 6831, 6984, 7193, 8700, 8710, 0102680730016651, 6654, 8390, 9019, 0027, 0618, 1100, 1452, 1535, 2246, 2508, 2537, 6829, 6830, 6831, జ్యువెలర్స్ స్ట్రీట్, 0114060700093024, 3233, 3536, 3935, 5192, 6329, 6663, 6769, 7170, 7177, 7716, 7886, 8357, 8550, 8703, 8730, 9052, 9146, 9294, 9492, 9745, 9822, 9866, 9950, 0025, 2597, 2598, 2601, 0114060730024430, 6945, 7922, 9192, 0942, 2098, 4564, 4571, 4573, 4574, 4578, 4580, 4581, 4583, 4586, 4587, 4588, 4589, 4590, 4594, 4595, 4598, 4601, 0571, కామన్ చౌరాస్తా, 0102930700790880, 3251, 4496, 5068, 5184, 8665, 0102930730015192, 0212, 0759, 3309, 6406, 6408, 6411, 6413, 6414, 6415, 6416, 6418, 6419, 6421, 6422, 6430, 6432, 6434, 6435, 6447, 6448, కరీంనగర్, గాంధీ రోడ్డు, 0116130700057373, 7428, 7609, 9258, 0432, 0969, 1214, 1411, 2094, 3134, 3908, 3924, 3978, 4082, 4377, 4378, 6804, 0116130730019207, 9605, 1856, 1857, 1858, 3879, 4218, 4564, 5179, 6113, 7307, 7806, 7808, 8386, 8566, 8814, 0569, 0570, 0572, 0591, 0596, 0598, 0602, 0188, కోరుట్ల, 0102800700048163, 8571, 9317, 9391, 9972, 9996, 0517, 0521, 0550, 0102800730011408, 1602, 1603, 1604, 1605, 1606, 1607, 1608, 1609, 1610, 1611, 2277, 2282, 4166, 7479, 7480, 7481, 7486, 7487, 7490, కోఠి రాంపూర్, 0109430700058828, 9158, 9680, 9698, 0006, 0270, 0299, 0442, 0518, 1013, 1425, 1517, 1612, 1739, 1772, 1855, 3477, 3483, 0109430730025205, 7487, 7603, 8194, 8229, 8276, 8389, 5148, 5149, 5153, 5156, 5158, 5160, 5164, 5165, 5170, 5171, 5180, మంకమ్మతోట, 0109590700091055, 1783, 2360, 2723, 2764, 3100, 3329, 3428, 3482, 3492, 5807, 5815, 5819, 0109590730027350, 7662, 0783, 5216, 5347, 5519, 7400, 7403, 7409, 7411, 7412, 7418, 7423, మెట్‌పల్లి, 0103000700074241, 4375, 4382, 4943, 6552, 6943, 7434, 7488, 7750, 7846, 7911, 8035, 8074, 8261, 8642, 8856, 8901, 9121, 9193, 9321, 9895, 9943, 0089, 0091, 0101, 0103, 0117, 0131, 2453, 0103000730023484, 5105, 5156, 6282, 6287, 7091, 7161, 7188, 7990, 9108, 9161, 9364, 9462, 5457, 5461, 5467, 0185, ఖమ్మం, గాంధీ చౌక్, ఖమ్మం, 0118570700089321, 9684, 0566, 0914, 1054, 1443, 1735, 2088, 2630, 2984, 3387, 3891, 3912, 4244, 4401, 4432, 4691, 5211, 5594, 6313, 6326, 6560, 7203, 7423, 7445, 7466, 7477, 7506, 7862, 7883, 8280, 8352, 8430, 8484, 0705, 0118570730016681, 8645, 8682, 9571, 1188, 1991, 5790, 4628, 4629, 4644, 4648, 4652, 4654, 4658, 0451, ఖమ్మం, 0123120700072803, 2962, 3543, 3857, 3958, 4049, 4563, 4795, 5224, 5620, 6435, 6721, 6792, 6821, 6874, 6879, 6945, 7005, 7024, 7099, 7157, 7213, 7257, 7331, 7359, 7421, 7422, 7451, 7501, 7593, 7854, 7962, 7995, 8016, 8017, 8048, 9487, 9613, 9656, 0123120730017465, 8890, 9359, 0835, 7456, 7461, 7462, 7464, 7465, 7466, 7477, 7478, 7479, 7483, 7484, 7485, 7487, మధిర, 0116120700039512, 0416, 0655, 0724, 0787, 0879, 0952, 1273, 1450, 1996, 2003, 2091, 2185, 2602, 2697, 2761, 2791, 2811, 2897, 0116120730009291, 9482, 0006, 0125, 0213, 0258, 0907, 1163, 1592, 2099, 2128, 2172, 2212, 2225, 5920, 5924, మణుగూరు, 0117110700119983, 0156, 0504, 0600, 1458, 1551, 1622, 2130, 2604, 2636, 3288, 3322, 4539, 4948, 5088, 5194, 5307, 5503, 5505, 5762, 5821, 5880, 5898, 5931, 5958, 6039, 6133, 6137, 0117110730035571, 5587, 7397, 8545, 8709, 8712, 5356, 5364, 5374, 5376, పాల్వంచ, 0117160700065810, 6359, 7554, 7750, 9470, 9605, 9910, 0208, 0397, 0456, 0585, 0587, 0668, 0692, 0734, 0766, 0780, 0836, 0117160730039175, 2241, 2881, 2882, 2887, 2889, 2890, 2891, 2892, 2895, 2901, 2902, 2903, 2904, 2905, 2906, 2909, 2910, 2911, 2912, 2915, 2916, వినోద్‌మహల్ సెంటరు, ఖమ్మం, 0104080700808838, 0478, 1079, 4015, 4712, 4875, 5332, 5469, 7078, 7560, 7573, 7883, 8002, 8341, 8374, 8562, 8600, 8632, 8713, 8816, 9041, 9087, 9104, 9120, 9139, 9231, 9440, 9706, 9886, 9950, 0120, 0126, 0380, 0564, 0571, 0580, 0609, 0702, 0719, 0736, 0752, 0779, 0781, 2769, 2778, 0104080730028239, 8628, 8708, 9328, 0169, 0453, 1024, 2343, 2596, 2780, 2863, 2866, 2930, 0991, 1556, 1558, 1559, 1560, 1561, 1563, 1564, 1568, 1570, 1571, 1572, 1573, 1575, 1576, 1577, 1580, వైరా రోడ్డు, ఖమ్మం, 0121480700078561, 8922, 8941, 0620, 0943, 1220, 1343, 1465, 1742, 1845, 2112, 2191, 2436, 2680, 2686, 2719, 2840, 2845, 3324, 3580, 3676, 3844, 3875, 5876, 0121480730024926, 5841, 9605, 0175, 0180, 0847, 0921, 0942, 1035, 1101, 1266, 2583, 3377, 4229, 4529, 4531, 4536, 4537, 4538, 4539, 4544, 4546, అశ్వారావుపేట, 0116290700030630, 1415, 1844, 2096, 2467, 2482, 2550, 3477, 0116290730021366, 1977, 6059, బి.సి.ఎం. రోడ్డు, కొత్తగూడెం, 0104620700759826, 0425, 0435, 1044, 1066, 2721, 2727, 0104620730017786, 7817, 7906, 4126, 4128, 4130, 4136, 4139, 4140, 4141, 4147, 4148, 4149, 4150, 4151, 4152, 4153, 4156, 4157, కొత్తగూడెం, 0117660700073296, 3567, 5954, 6062, 6619, 7023, 8724, 8853, 0117660730020586, 8260, 8271, 8272, 8277, 8282, 8283, 8285, 8286, 8288, కొత్తగూడెం పోస్టాఫీసు, 0113480700068710, 5458, 6109, 7941, 8230, 8262, 8479, 9287, 9357, 9390, 9447, 0113480730028024, 8062, 7914, 7919, 7921, 7933, 7934, సత్తుపల్లి, 0114490700052672, 6918, 6965, 7528, 7589, 7606, 8980, 9506, 9546, 9585, 9596, 9808, 9868, 9890, 9924, 9956, 0007, 0220, 0339, 0639, 0741, 0914, 0916, 0938, 0114490730019352, 0023, 0197, 3376, 2282, 2284, 2286, 2290, 2291, 2292, 2293, 2294, 2295, 2296, 2299, 2300, 2301, 2304, 2314, 2316, ఇల్లెందు, 0113290700116426, 6872, 8390, 8395, 8900, 9026, 0316, 0970, 2481, 2583, 2698, 2986, 3479, 4065, 4807, 5072, 5157, 5289, 5307, 5324, 8056, 8060, 0113290730024605, 4967, 7311, 8528, 8827, 0186, 0233, 0436, 0458, 0477, 1166, 1167, 1171, 1172, 1175, 1177, 1178, 1179, 1181, 1184, 1186, మహబూబాబాద్, మహబూబాబాద్, 0118020700103629, 3918, 4010, 6321, 6705, 7184, 7422, 8085, 8437, 8589, 8612, 8633, 8726, 8799, 8818, 8861, 9493, 9586, 9593, 9646, 9661, 9868, 0050, 0068, 0083, 0159, 0185, 0221, 0118020730014214, 6261, 8014, 9138, 9946, 1084, 1293, 1504, 1905, 1921, 2008, 2194, 2434, 2487, 2519, 2597, 8834, 8836, తొర్రూరు, 0116580700070802, 2680, 3404, 5702, 5805, 6400, 6654, 6666, 6819, 6843, 7052, 7248, 7641, 7760, 7838, 7905, 7947, 7952, 7978, 8009, 8040, 8071, 8080, 8112, 0116580730017851, 3455, 3922, 5459, 5924, 6068, 6137, 6489, 6655, 6679, 7523, 7524, 8034, 8035, 8047, 8070, 8283, 8337, 8340, 8425, 8456, 8473, 8477, 8495, 8504, 7310, 7317, 7318, 7320, 7321, 7324, 7325, 7329, 7330, 7332, 7335, 7336, 7337, 7338, గోదావరిఖని, 0115490700058692, 8706, 9850, 9968, 0229, 0596, 1105, 1250, 1263, 1267, 0115490730027651, 8671, 3117, 4263, 4264, 4265, 4266, 4270, 4275, 4284, 4291, 4292, కల్యాణ్ నగర్, గోదావరిఖని, 0128080700047235, 0352, 0808, 1650, 1744, 1839, 1849, 4208, 4210, 0128080730049638, 2335, 3015, 3608, 4788, 4795, 4796, 4797, 4800, 4801, 4802, 4805, 4816, 4817, 4818, 4819, 4820, 4830, 4831, 4839, 4841, 4843, 4855, 4858, మంథని, కరీంనగర్, 0120910700052758, 4729, 0120910730027439, 7440, 7453, మార్కండేయ కాలనీ, కరీంనగర్, 0125150700041104, 2917, 5065, 6139, 6481, 0125150730042791, 3125, 3295, 7757, 7762, 7763, 7764, 7766, 7772, 7777, 7780, 7784, 7785, 7789, 7790, 7791, 7792, 7793, 7794, 7799, 7802, 7806, 7809, 7811, 7813, 7814, పెద్దపల్లి, కరీంనగర్, 0120520700069891, 0618, 0717, 1752, 1812, 1875, 2392, 3458, 3914, 4562, 4568, 5029, 5042, 5167, 5298, 5344, 5589, 5893, 5959, 6063, 6107, 6150, 6152, 6211, 6266, 8979, 8980, 8983, 8986, 8987, 8989, 0120520730022198, 7481, 7540, 9109, 9162, 9195, 1112, 1271, 2357, 2794, 2848, 3042, 3067, 3116, 3131, 7448, 7458, 7459, 7463, 7464, 7468, 7470, 7471, 7476, 7477, 7478, 7486, 7487, 7488, 7489, 7491, 7492, 7494, 0123, రామగుండం, ఎన్.టి.పి.సి., 0115190700062416, 3813, 9565, 0115190730032861, 5064, 5117, 5123, 5124, 5126, 5138, 5139, 5140, 5142, 5144, 5149, హుస్నాబాద్, 0116090700048939, 2091, 2375, 2536, 2837, 3310, 3483, 3909, 4406, 4604, 4688, 4694, 4738, 4741, 0116090730011113, 1501, 6758, 6762, 6764, 6765, 6766, 6767, 6769, 6770, 6772, 6775, సిరిసిల్ల, సిరిసిల్ల, 0103870700775787, 8018, 8688, 9442, 0152, 0540, 0622, 1865, 2386, 2402, 3083, 3370, 3458, 4155, 4190, 4636, 4695, 4881, 5429, 0103870730023287, 5810, 7902, 7837, 7839, 7840, 7841, 7842, 7843, 7845, 7850, 7851, 7855, వరంగల్, భవానీ నగర్-వరంగల్, 0133910700050311, 2162, 3621, 6151, 7464, 7636, 7860, 7901, 8096, 0543, 0544, 0548, 0549, 0133910730027038, 6798, 0839, 0840, 0844, 0845, 0850, 0852, 0853, 0854, 0857, 0864, 0866, 0870, 0871, 0876, 0877, 0885, 0886, 0887, దేసాయిపేట-వరంగల్, 0107410700117604, 1175, 1221, 3231, 3931, 4110, 4209, 4719, 4769, 5330, 5395, 5828, 6023, 6657, 7293, 7352, 7367, 7382, 7594, 7976, 8012, 8216, 8258, 8402, 9003, 9089, 9148, 9277, 9321, 9403, 9411, 9572, 9587, 9654, 9666, 9842, 9928, 0071, 0123, 0320, 0322, 0328, 0352, 0367, 0374, 0375, 0379, 0387, 0464, 0480, 0536, 0573, 0585, 0589, 0602, 0613, 0630, 0643, 0653, 0655, 3446, 0107410730046251, 8832, 9111, 9225, 0596, 1798, 1935, 2525, 2810, 2811, 2880, 3022, 3122, 3201, 3252, 3257, 3275, 4421, 4430, 4431, 4432, 4433, 4434, 4441, 4443, 4444, 4447, 4448, 4450, 4451, 4457, 4467, 4469, 4470, 4471, 4472, హన్మకొండ, 0107390700127584, 8398, 0010, 1625, 3810, 7570, 7725, 8200, 8323, 8685, 8945, 8989, 9420, 9564, 9792, 0376, 0626, 0738, 0739, 0749, 0771, 3883, 0107390730041465, 1466, 2760, 7472, 7592, 9527, 0810, 0879, 1135, 1327, 1366, 4706, 4716, 4719, 4722, 4723, 4724, 4726, 4728, 4729, 4730, 4738, 4741, 4743, 4744, 4746, 4747, 4748, 4749, 4750, 4755, హన్మకొండ బస్టాండ్, 0103860700124979, 9019, 9770, 9818, 9912, 0785, 1470, 1943, 2011, 3193, 3559, 3658, 3745, 3824, 3960, 4203, 4311, 4661, 4873, 5061, 5068, 5109, 5117, 5180, 5263, 5295, 5327, 5347, 5372, 5380, 5421, 8302, 8303, 0103860730031954, 6647, 7413, 8661, 9203, 4120, 4128, 4132, 4135, 4136, 4138, 4149, 2217, జె.పి.ఎన్. రోడ్డు, వరంగల్, 0107480700077422, 9419, 0133, 0779, 0906, 0935, 0976, 1102, 2521, 2524, 2834, 2851, 0107480730025778, 8600, 8845, 8866, 5164, 5168, కాశీబుగ్గ, 0112170700111171, 8238, 8354, 1667, 3307, 3510, 4000, 4167, 4480, 5974, 6691, 6962, 6973, 7056, 7748, 7920, 8079, 8186, 8317, 8411, 8502, 8668, 8682, 8971, 9144, 9204, 9352, 9752, 9798, 9945, 0201, 0251, 0257, 0262, 0317, 0321, 0415, 0420, 0444, 0645, 0724, 0735, 0738, 0745, 4477, 0112170730037047, 3835, 6760, 7000, 7001, 7156, 7706, 9247, 9777, 9952, 0046, 1906, 1914, 1923, 1936, 1943, 1944, 1945, 1946, 0186, కాజీపేట, 0112160700108443, 2877, 1860, 2192, 2836, 3344, 3955, 4104, 4734, 5194, 5362, 5527, 6124, 7798, 8274, 9864, 0228, 0552, 0754, 1012, 1162, 1476, 1617, 1831, 1964, 2112, 2482, 2697, 2721, 2752, 2766, 2812, 2831, 2834, 2853, 2873, 2890, 0112160730038685, 1839, 3546, 3709, 3967, 5073, 6576, 6945, 9040, 9073, 9278, 3075, 3079, 3081, 3082, 3084, 3092, 3101, 3112, 3114, 3116, ఎం.జీ.ఎం. వరంగల్, 0122870700066833, 7790, 0436, 1182, 2028, 3548, 3555, 0122870730030854, 2426, 2725, 9666, 9670, 9672, 9674, 9683, 9684, నాయిమ్ నగర్ బ్రాంచి, 0112180700112847, 8999, 9464, 1030, 1061, 2723, 3066, 3260, 3879, 4114, 4177, 4365, 4367, 4512, 4535, 4802, 5180, 5253, 5254, 5309, 5654, 5757, 5758, 5770, 5775, 5849, 8609, 8611, 8618, 8620, 0112180730036181, 9481, 9814, 4140, 4252, 4449, 4453, 4692, 8755, 8767, 8768, 8771, 8772, 8773, 8774, 8780, 8781, 8782, 8783, 8784, 8791, 8793, 8794, 8796, 8797, 8798, 8803, 8805, 8806, 8812, 8813, 8816, నక్కలగుట్ట, 0107520700094677, 6514, 6515, 6852, 7130, 7533, 7638, 7680, 8154, 8242, 8342, 8358, 8383, 8534, 0107520730033390, 3642, 3964, 2992, 6937, 6955, 6956, 6957, 6958, 6969, 6972, 6974, 6976, 6977, 6978, 6980, 6981, 6984, నరసంపేట, 0115690700116381, 6776, 7081, 7113, 7117, 7438, 7782, 8206, 8693, 8696, 8754, 8786, 9980, 0640, 2004, 2428, 3164, 3306, 3614, 3618, 3806, 4142, 4233, 4235, 4245, 4253, 4268, 4408, 4707, 4767, 4866, 4885, 4899, 5005, 5026, 5030, 5450, 5493, 5574, 5593, 5594, 8136, 8139, 8142, 8349, 8547, 0115690730036051, 7813, 9294, 9490, 0814, 1002, 1119, 1243, 1557, 1558, 1562, 1594, 1679, 9087, 9088, 9096, 9098, 9099, 9106, 9111, 9116, 9117, 9122, నిట్ సుబేదారి, 0122010700066655, 7330, 8486, 9257, 9290, 9317, 9456, 9520, 1507, 1511, 0122010730025418, 9550, 9557, 9559, 9563, 9564, 9567, 9568, 9569, 9570, 9571, 9572, 9574, 9576, 9582, 9584, 9587, 9590, పరకాల, 0118130700092271, 5637, 5896, 6000, 7461, 8005, 8006, 8139, 8316, 8427, 8885, 9006, 9017, 9736, 0315, 0672, 1621, 1824, 1957, 2120, 2127, 2192, 2254, 2718, 3094, 3396, 3433, 3458, 3586, 3630, 3844, 3927, 4025, 4043, 4169, 4197, 4212, 4223, 4243, 4280, 7264, 0118130730014347, 0859, 1309, 3709, 3843, 6411, 6480, 6489, 6569, 6627, 6629, 6632, 6633, 6649, సుబేదారి వరంగల్, 0130540700071326, 1462, 1769, 4190, 5066, 5305, 5306, 5343, 5380, 6193, 6713, 7100, 7115, 7126, 7158, 7274, 0130540730026332, 2556, 4536, 5953, 8019, 8516, 0064, 0067, 0068, 0073, 0074, 0075, 0076, 0077, 0078, 0079, 0090, 0091, ఎస్.వి.ఎన్. రోడ్డు, వరంగల్, 0102970700091992, 2834, 3971, 4312, 4384, 4621, 6121, 6697, 6826, 6863, 7022, 7237, 7435, 7490, 7550, 0102970730024767, 4818, 5081, 5908, 6003, 7345, 7593, 4348, 4350, 4355, 4356, 4359, 4360, 4361, 4451, వరంగల్, 0119910700076723, 7732, 8242, 8414, 9100, 0124, 0434, 1087, 1160, 1248, 1369, 1464, 1586, 1651, 1824, 1884, 2037, 2147, 2153, 2197, 2257, 2304, 2324, 2331, 4277, 0119910730020171, 0172, 0173, 1155, 1512, 2134, 2821, 3399, 4344, 4518, 4734, 4752, 0913, 0932, వరంగల్ పోస్టాఫీసు, 0122880700108231, 9758, 0635, 1366, 3208, 3660, 3816, 3843, 3960, 4485, 4611, 4733, 4768, 5115, 5124, 5283, 5426, 5458, 5571, 5863, 6116, 6129, 6159, 6163, 6189, 6217, 6225, 6278, 9141, 9157, 9158, 0122880730028558, 0088, 2658, 5012, 5180, 7153, 7641, 7747, 7758, 7771, 7442, 7451, 7457, 7459, 7460, 7463, 7464, 7465, 7466, 7467, 7468, 7469, 7471, 7472, 7473, 7474, 7475,

పై వేలంలో పాల్గొనడానికి ఇష్టపడే వ్యక్తులు ఈ క్రింది వాటికి కట్టుబడి ఉండాలి: ఆసక్తి గల బిడ్డర్లు వేలం జరిగిన రోజున EFT/RTGS ద్వారా EMD (విఫలమైన బిడ్డర్లకు తిరిగి చెల్లించబడుతుంది)గా రూ. 10,000/సమర్పించాలి. బిడ్డర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఐడీ కార్డు/పాన్ కార్డును తీసుకురావాలి. మరిన్ని వివరాలకు 9072607147నంబర్‌ను సంప్రదించండి

అధీకృత అధికారి
మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

ఔట్‌సోర్సింగ్ జీతాల్లో కటింగ్!

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నారు అనే విషయాలు పక్కన పెడితే.. రాష్ట్రంలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనం కంటే అదనంగా చెల్లిస్తున్నట్టుగా తాజాగా ఆడిట్ తనిఖీలలో వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపార్ట్మెంట్‌లలో ఈ తరహా చెల్లింపులు జరుగుతున్నట్టుగా ప్రభుత్వం దృష్టికి రాగా.. ముందుగా మున్సిపల్ శాఖలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో (యూఎల్‌బీ) ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లిస్తున్న వేతనాలపై ఆడిట్ డిపార్ట్మెంట్ ఫోకస్ పెట్టింది. దీంతో మంచిర్యాల జిల్లా మున్సిపాలిటీల ఆడిట్‌లో మొత్తం రూ.73.23 లక్షలు అదనపు వేతనాలు చెల్లించినట్లు ఆడిట్ శాఖ గుర్తించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో సమగ్ర తనిఖీలు చేపట్టాలని రాష్ట్ర ఆడిట్ సంచాలకులు సర్క్యులర్ జారీ చేశారు.

రికవరీ చేయాలని...

2025-26 వార్షిక ఆడిట్ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన పరిశీలనలో మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి, మందమర్రి, చెన్నూరు, నస్పూర్ మున్సిపాలిటీల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జి.ఓ.ఆర్.టి. నెం.69 (తేదీ 01-02-2025)లో నిర్దేశించిన వేతనాల కంటే అధికంగా జీతాలు చెల్లించినట్లు తేలింది. ఇదే తరహా అవకతవకలు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా గుర్తించినట్లు ఆడిట్ శాఖ వెల్లడించింది. ఆడిట్ శాఖ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం పబ్లిక్ హెల్త్ వర్కర్లకు రూ.16,600లు చెల్లించాల్సి ఉండగా, రూ. 17,600లు, డ్రైవర్లకు రూ.16,600లకు బదులుగా రూ.21,500లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.19 ,500లకు బదులుగా రూ.24,750, ఆఫీస్ సబార్డినేట్స్ అండ్ అదర్స్‌కు రూ.15,600 లకు బదులుగా రూ.17,600లు చెల్లించినట్టుగా ఆడిట్‌తనిఖీలలో గుర్తించారు.

ఈ మేరకు మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీలలో రూ.27.32 లక్షలు, నస్పూర్ మున్సిపాలిటీలో రూ.24.13 లక్షలు, చెన్నూరు మున్సిపాలిటీలో రూ.11.56 లక్షలు, మందమర్రి మున్సిపాలిటీలో రూ.10.21 లక్షలు కలిపి మొత్తం రూ.73.23 లక్షల అదనపు చెల్లింపులు జరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. పబ్లిక్ వర్కర్లకు నెలకు రూ. 1000లు, డ్రైవర్లకు రూ.4,900లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.5,250లు, ఆఫీస్ సబార్డినేట్, ఇతరులకు రూ. 2 వేలు చొప్పున అదనంగా చెల్లించిన ఈ వేతనాలను రికవరీ చేయాలని రాష్ట్ర ఆడిట్ శాఖ మంచిర్యాల జిల్లా ఆడిట్ శాఖ అధికారులను ఆదేశించింది.

రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలకు ఆదేశం...

ప్రస్తుతం మంచిర్యాల జిల్లాపై మాత్రమే ఫోకస్ చేసి అదనపు చెల్లింపులు జరిగినట్టుగా గుర్తించిన ఆడిట్ శాఖ రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఔట్ సోర్సింగ్ వేతనాల చెల్లింపులపై తనిఖీలకు సిద్ధమైంది.అంతే కాకుండా, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనం కంటే అదనంగా చెల్లించడంపై అన్ని శాఖల్లోనూ తనిఖీలు చేపట్టాలని జిల్లా ఆడిట్ అధికారులకు ఆదేశించింది. దీంతో 2024-25, 2025-26 సంవత్సరాలకు సంబంధించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతన బిల్లులు, రిజిస్టర్లను ఆడిట్ అధికారులు పరిశీలించనున్నారు.

అధికంగా చెల్లించిన వేతనాలతో పాటు అదనంగా చెల్లించిన ఈపీఎఫ్, ఈఎస్ఐ మొత్తాలను కూడా లెక్కించి సంబంధిత కమిషనర్లు, కార్యనిర్వాహక అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఇప్పటికే అదనంగా చెల్లించిన మొత్తాలను తిరిగి వసూలు చేసి, భవిష్యత్తులో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మాత్రమే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆడిట్ పూర్తయ్యాక రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన అదనపు వేతన చెల్లింపులపై సమగ్ర నివేదికను రాష్ట్ర ఆడిట్ సంచాలకుల కార్యాలయానికి సమర్పించాలని ఆదేశిస్తూ, ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

తెలంగాణ సాధనలో చిరస్మరణీయ పాత్ర

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ రాష్ట్ర సాధనలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి కీలకపాత్ర పోషించారని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో ఆయన చేసిన కృషి మరవలేదని పలువురు మంత్రులు, వక్తలు కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తిస్థల్‌లో ప్రభుత్వం తరపున వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఆయన సమాధిపై పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుమారులు అరవింద్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సోదరుడు సూదిని పద్మారెడ్డి ఆయన కూతురు సీఎం రేవంత్ రెడ్డి భార్య గీత రేవంత్‌రెడ్డి ఇతర కుటుంబసభ్యులతో మాట్లాడారు.

వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. నివాళులర్పించిన వారిలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారు వి హనుమంత రావు, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, మండలి మాజీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్ రావు, సీపీఎం నేత జూలకంటి రంగారెడ్డి పలువురు నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో మేధస్సుకు, విలువలకు, నిబద్ధతకు ప్రతిరూపంగా నిలిచిన మహానేత సూదిని జైపాల్‌రెడ్డి అని అన్నారు. పదవులకు విలువలను తీసుకొచ్చిన నిజాయితీ గల అరుదైన ప్రజానాయకుడని కొనియాడారు. చిన్న వయసు లోనే పోలియో బారిన పడినప్పటికీ అసామాన్య ఆత్మస్థైర్యం, మేధస్సు, వాక్‌చాతుర్యంతో దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఎన్నో శిఖరాలను అధిరోహించారని పేర్కొన్నారు. 1998లో దక్షిణ భారతదేశం నుంచి తొలిసారి అత్యుత్తమ పార్లమెంటేరియన్ పురస్కారాన్ని అందుకోవడం గర్వకారణమని అన్నారు. బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, దేశంలోనే ఎంతో ఆదరణ పొందిన నాయకుడని,, లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, పదునైన ప్రసంగాలతో గళమెత్తిన మేధావి జైపాల్ రెడ్డి అని కొనియాడారు. 15 వ లోక్‌సభలో ఆయనతో కలిసి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నానని, తమకు ఎంతో స్ఫూర్తినిచ్చారని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, నీతి, నిబద్ధతతో రాజకీయం చేసిన నేతజైపాల్ రెడ్డి అని కొనియాడారు.

గాంధీభవన్‌లో....

గాంధీభవన్‌లో జైపాల్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు కుమార్ రావు, సంగిశెట్టి జగదీష్, అల్లం భాస్కర్ , లక్ష్మణ్ యాదవ్, కోట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.